క్లుప్తంగా

కందిపంట పరిశీలన



గొల్లలదొడ్డిలో కందిపంటను పరిశీలిస్తున్న ఏఓ మల్లేష్‌కుమార్

సి.బెళగల్: మండలంలోని గొల్లలదొడ్డి గ్రామంలో రైతులు సాగు చేసి కంది పంటను శుక్రవారం ఏఓ మల్లేష్‌కుమార్ పరిశీలించారు. పంటకు సోకిన సెనగపచ్చ పురుగును గమనించిన ఏఓ సస్యరక్షణ పద్ధతులను రైతులకు తెలిపారు. లీటరు నీటిలో రెండు మిల్లీ లీటర్ల క్వినాల్ ఫాస్‌ను, లేదా ఒక లీటరు నీటికి రెండు మిల్లీ లీటర్ల క్లోరోఫాస్ చొప్పున కలిపి పిచికారీ చేయాలని సూచించారు. మంచి పూత రావడానికి ప్లానోఫిక్స్‌ను పిచికారీ చేయాలన్నారు. అనంతరం ఆర్బీకేను తనిఖీచేసిన ఏఓ రైతులకు అందుబాటులో ఉండాలని వ్యవసాయ సహాయకులు, సిబ్బందిని ఆదేశించారు.

రైతుల వివరాలు సేకరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఏఓ రవిప్రకాష్

కోడుమూరు రూరల్ : వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వం కోడుమూరును కరువు మండలంగా గుర్తించిందని, పంట నమోదు ఆధారంగా ఆర్‌బీకే సిబ్బంది రైతుల వివరాలను సేకరించాలని ఏఓ రవిప్రకాష్ సూచించారు. శుక్రవారం కోడుమూరులోని రైతు భరోసా కేంద్రంలో ఆర్‌బీకే సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఏఓ మాట్లాడారు. ఖరీఫ్‌లో రైతులు సాగు చేసిన పంటలను ఇప్పటికే పూర్తిగా నమోదు చేయడం జరిగిందని, రైతులకు సంబంధించిన పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్, బ్యాంకు అకౌంట్ జిరాక్స్‌లను సోమవారంలోపు సేకరించాలని ఆర్బీకే సిబ్బందిని ఏఓ ఆదేశించారు. ఐదెకరాల వరకు ప్రభుత్వం పంట నష్టపరిహారాన్ని అందజేస్తుందన్నారు. సమావేశంలో ఏఈఓ తస్లీమ్, ఆర్‌బీకే సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

పాణ్యం: మండల కేంద్రమైన పాణ్యంలోని స్టీల్ ప్లాంట్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలైనట్లు 108 సిబ్బంది తిరుపాల్, ప్రసాద్ తెలిపారు. వివరాల మేరకు స్టీల్‌ప్లాంట్ సమీపంలో కారు ఎదురుగాస్తున్న బైక్‌ను ఢీకొనడంతో బైక్‌పై ఉన్న పాణ్యం గ్రామానికి చెందిన పుల్లయ్య, మధుకు తీవ్రగాయాలైనట్లు తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న 108వాహనం గాయపడిన వారిని శాంతిరాం ఆసుపత్రికి తరలించారు.

అబుల్ కలాం సేవలు చిరస్మరణీయం



కార్యక్రమంలో మాట్లాడుతున్న సయ్యద్ సమీవుద్దీన్ ముజమ్మిల్

కర్నూలు (న్యూటౌన్): మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఇంగ్లిష్, హిందీ, ఉర్దూ భాషలలో పండితులని, విద్యాశాఖ మంత్రిగా అందరినీ మెప్పించారని ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని ఉస్మానియా కళాశాల ప్రిన్సిపల్ సయ్యద్ సమీవుద్దీన్ ముజమ్మిల్ అన్నారు. శుక్రవారం ఉస్మానియా కళాశాలలో ఉర్దూ అరబిక్ పర్షియన్ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ విద్యా దినోత్సవం, మైనారిటీ సంక్షేమ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవంగా గుర్తించారని, విద్యార్థులు మౌలాన అబుల్ కలాంను ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు అబ్దుల్ లతీఫ్, సలీంబాషా, వహాబ్, అబ్దుల్ కరీం, సాజిద్, మహమ్మద్ సోహెల్, విద్యార్థులు పాల్గొన్నారు.

సున్నపు ఫ్యాక్టరీ తనిఖీ

కర్నూలు (న్యూటౌన్): డోన్ మండలం యు కొత్తపల్లిలో సున్నపురాయి ఫ్యాక్టరీని తనిఖీ చేసినట్లు మైనింగ్ డిప్యూటీ డైరెక్టర్ రాజశేఖర్ తెలిపారు. శుక్రవారం యు కొత్తపల్లె గ్రామంలోని సర్వే నంబర్ 446లో సున్నపు ఫ్యాక్టరీలో సున్నపురాయి నిల్వలపై తనిఖీలు చేపట్టామన్నారు. ఎంతమేర సున్నపు రాయి నిల్వలు ఉన్నాయి, స్టాక్‌పై కొలతలు తీసుకుని, ఏమైనా లోపాలున్నాయా అని పరిశీలించామన్నారు.

ఓటు నమోదుపై అవగాహన కల్పించండి

కల్లూరు: పోలింగ్ బూత్ పరిధిలోని 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటు నమోదు చేసుకునేల అవగాహన కల్పించాలని తహసీల్దార్ రమేష్‌బాబు బిఎల్వోలకు సూచించారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని బీఎల్వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త ఓటర్ల నమోదు, అడ్రస్ మార్పులు, చేర్పులు తదితర వివరాలు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జగనన్న పాలన

కోడుమూరు రూరల్: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని, సచివాలయాలు, వలంటరీ వ్యవస్థల ద్వారా నేరుగా లబ్ధిదారులకు ప్రభుత్వ ఫలాలు అందజేస్తున్నారని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ పేర్కొన్నారు. శుక్రవారం కోడుమూరులోని గ్రామ సచివాలయం-2లో ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. నాలుగున్నరేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, సీఎం జగన్ చేసిన మేలును ప్రజలకు వివరించడంతో పాటు, 33 సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు ప్రత్యక్షంగా, పరోక్షంగాను లబ్ధి పొందిన వివరాల బోర్డును అధికారులు,వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. నాలుగున్నరేళ్ల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలన, గతంలో చంద్రబాబు సాగించిన పాలనకు ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. ప్రభుత్వం పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందజేస్తుంటే సోమరులను చేస్తున్నారని చంద్రబాబు విమర్శిస్తున్నారని, పేదవాడు బాగుపడితే తట్టుకోలేకపోతున్నారన్నారు. తాను ప్రజలకు ఏమి చేస్తానో చెప్పకుండా కేవలం ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్న చంద్రబాబుకు ప్రజలే తగిన బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే డా.సుధాకర్ స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చంద్రశేఖర్, ఏపీఎం పుష్పావతి, సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ ఇన్‌చార్జ్ లాయర్ ప్రభాకర్, స్థానిక నాయకులు మధుమోహన్‌రెడ్డి, అద్దుగల రాజశేఖరరెడ్డి, షాకీర్‌బాషా, ప్రతాప్‌రెడ్డి, బలరాం, జయన్న, రమణారెడ్డి, అయ్యప్ప, ఇమ్మానేయులు తదితరులు పాల్గొన్నారు.



కోడుమూరులో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్



సి.బెళగల్‌లో గృహ సారథులు, మహిళలతో ఎమ్మెల్యే

ప్రజల పక్షాన నిబడిన నాయకుడు సీఎం జగన్

సి.బెళగల్: రాష్ట్ర ప్రజల పక్షాన నిలబడిన ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశ చరిత్రలో నిలిచిపోతారని ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రం సి.బెళగల్ గ్రామ సచివాలయం -2లో జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రజలకు ప్రభుత్వ నుంచి వర్తించిన సంక్షేమ పథకాలు, లబ్ధి వివరాలను ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో ఎమ్మెల్యే ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. సీఎం జగన్ ప్రజలందరికీ మంచి చేశారని, వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి వైఎస్ జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా గెలుపించుకోవాలని కోరారు. గ్రామంలోని ఒక్క సచివాలయం -2 లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రూ.23,92,22,488 లను ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన ప్రజలకు అందజేయడం జరిగిందని వివరించారు. అనంతరం ఎమ్మెల్యే సంక్షేమ బోర్డు, వైఎస్సీర్‌సీపీ జెండా ఆవిష్కరించారు. డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గిరిజోను, ఎంపీటీసీ సభ్యుడు వీరన్న గౌడ్, జేసీఎస్ మండల కన్వీనర్ సీబీ తులసిరెడ్డి, నాయకులు రఘురెడ్డి, బస్సయ్య, లచ్చప్ప, గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.

జగన్‌తోనే పేదల ఆర్థికాభివృద్ధి

గడివేముల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే పేదల ఆర్థికాభివృద్ధి సాధ్యమని జెడ్పీటీసీ సభ్యుడు చంద్ర శేఖరరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు శివరామి రెడ్డి తెలిపారు. మండల కేంద్రం గడివేముల రెండవ సచివాలయంలో శుక్రవారం ఆంధ్ర ప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు కావాలంటే (వై ఏపీ నీడ్స్ జగన్) కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ నాలుగున్నరేళ్ల పాలనలో సీఎం వైఎస్ జగన్ ఎన్నో అద్భుతమైన సంక్షేమ పథ కాలను ప్రజలకు అందించారన్నారు. రెండవ సచివాలయ పరిధిలో దాదాపు 2500 మంది జనాభా ఉండగా ప్రభుత్వ నుంచి రూ.19 కోట్లు లబ్ధి పొందారన్నారు. అనంతరం ప్రతి ఇంటి వద్దకు వెళ్లి అభివృద్ధికి సంబంధించిన బుక్‌లెట్‌ను అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు దేశం నా గేశ్వర రెడ్డి,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

జగన్‌కు సాటి లేరు

పాణ్యం: సంక్షేమ పాలన అందించడంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ఎవ్వరూ సాటి లేరని ఎంపీపీ ఉసేన్‌బీ అన్నారు. శుక్రవారం పాణ్యం సచివాలయం-2 పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంక్షేమ ఫ్లెక్సీ బోర్డులను ఆమె ప్రారంభించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల వ్యవధిలో ప్రతి కుటుంబం ఆర్థికాభివృద్ధి సాధించిందంటే సీఎం జగన్ అమలు చేసిన సంక్షేమమే కారణమన్నారు. ఏడాదిలో ప్రతి కుటుంబానికి రూ. లక్ష వరకు లబ్ధి చేకూరిందన్నారు. అనంతరం జెండాను ఎగరవేసి అభివృద్ధి వివరాలు బోర్డును ఆవిష్కరించారు. కార్ర్యమంలో సర్పంచ్ మేకల పల్లవి, ఉప సర్పంచ్ పాలం చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ దస్తగిరి, సచివాలయాల కన్వీనర్ రాజన్న, ఎల్లగౌడ్, జిల్లా వైఎస్సార్‌టియూసీ అధ్యక్ష్యులు చాంద్‌బాష, డెవిడ్, సుబ్బరాయుడు, చల్లా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

కల్లూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ, వలంటీర్ వ్యవస్థల ద్వారా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఈశ్వరయ్య అన్నారు. శుక్రవారం చిన్నటేకూరు గ్రామ సచివాలయం దగ్గర 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు అవసరం' అనే కార్యక్రమం నిర్వహించారు. ఈఓఆర్డీ రవికిషోర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మండల జేసీఎస్ ఇన్‌చార్జ్ కేశవరెడ్డి, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కేవీ రమణారెడ్డి, సర్పంచ్ లక్ష్మన్న, ఎంపీటీసీ సామన్న హాజరయ్యారు. ముందుగా లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి వివిధ పథకాల ద్వారా పొందిన లబ్ధిని వివరించారు. అనంతరం సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ నేరుగా ప్రభుత్వ ఫలాలు అందజేసి పేదల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఎగ్జిక్యూటీవ్ సభ్యులు హనుమంతురెడ్డి, నాయకులు రామకృష్ణరెడ్డి, చాంద్‌బాషా, కార్పొరేటర్ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంచి చేసిన ప్రభుత్వాని దివించండి

కల్లూరు: ప్రజలకు మంచి చేసిన ప్రభుత్వాన్ని దీవించాలని కల్లూరు అర్బన్ క్లస్టర్-2 కన్వీనర్ (కార్పొరేటర్) సాన శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం కల్లూరులోని ఇందిరమ్మ కట్ట దగ్గర ఏపీకి ఎందుకు జగన కావాలని కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి కల్లూరు అర్బన్ జేసీఎస్ ఇన్‌చార్జ్ హనుమంతురెడ్డి, స్థానిక కార్పొరేటర్ నరసింహులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వార్డు నాయకులు సచివాలయం దగ్గర సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ నాలుగున్నారేళ్ల కాలంలో ప్రజలకు అందని పథకాల లబ్ధిని వివరించారు. అనంతరం కల్లూరు ఊరువాకిలి దగ్గర వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు వీరయ్య, రంగప్ప, జగదీష్, చిన్న, బాష, శివ, గోపీనాథ్, సిరాజ్, హుస్సేన్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.



బుక్ లెట్ అందజేస్తున్న నాయకులు



సంక్షేమ ఫ్లెక్సీ బోర్డులను ప్రదర్శిస్తున్న ఎంపీపీ ఉసేన్‌బీ



సంక్షేమ పథకాలను వివరిస్తున్న నాయకులు



సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు

సైన్స్ టాలెంట్ పరీక్ష

కర్నూలు (న్యూటౌన్): జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చేపట్టిన సైన్స్ టాలెంట్ పరీక్ష విద్యార్థుల నుంచి మంచి స్పందన లభించిందని జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు బిడి సుధీర్‌రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఖాజా హుస్సేన్ అన్నారు. శుక్రవారం కర్నూలు నగర శివారులోని ఇండస్ స్కూల్‌లో నిర్వహించిన చెకుముకి సైన్స్ టాలెంట్ పరీక్షకు విద్యార్థిని, విద్యార్థులు భారీగా హాజరయ్యారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు శంకరయ్య, రుద్రముని, సుధాకర్, వెంకటేశ్వర్లు, రవికుమార్, హేమంత్, ఆజాద్, రమాదేవి, విజయకుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



సైన్స్ టాలెంట్ పరీక్ష రాస్తున్న విద్యార్థులు

బీఎల్వోలు బాధ్యతగా వ్యవహరించాలి

● ఆర్డీఓ హరిప్రసాద్

సి.బెళగల్: ఓటరు జాబితాపై బీఎల్వోలు బాధ్యతగా వ్యవహరించాలని కర్నూలు ఆర్డీఓ హరిప్రసాద్ హెచ్చరించారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో తహసీల్దార్ శేషఫణి ఆధ్వర్యంలో రాజకీయ పార్టీ నాయకులు, బీఎల్వోలతో నిర్వహించిన సమావేశంలో ఆర్డీఓ మాట్లాడారు. బీఎల్వోలు ఎన్నికల విధులను ప్రధాన బాధ్యత లుగా భావించి, అర్హులైన వారిని ఓటర్లు చేర్చాలని సూచించారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి పొరపా ట్లు లేకుండా బీఎల్వోలు, బూత్‌లెవల్ ఏజెంట్లు (బీఎల్‌ఏ) శ్రద్ధ వహించాలన్నారు. అయితే కొందరు బీఎల్వోలు సమావేశానికి గైర్హాజరు కావడంపై ఆర్డీఓ మండిపడ్డారు. సమాచారం లేకుండ గైర్హాజరు అయితే శాఖాపరమైన కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ ప్రవీన్‌కుమార్ మాట్లాడుతూ బీల్వోలు ఇంటింటికీ తిరిగి ఓటరు జాబితాలను ఎలాంటి తప్పులు లేకుడా సిద్ధం చే యాలని సూచించారు. సమావేశంలో ఎంపీపీ బొంతలమునెప్ప, సెక్టోరియల్ అధికారులు ఏఓ మల్లేషకుమార్,ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ గోనేనాయక్, ఈఓఆర్డీ సందీప్, ఎంఈఓ – 2 ఆదామ్‌బాషా, ఏఎస్‌ఐ నాగ య్య, జేసీఎస్ మండల కన్వీనర్ సీబీ తులసిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు రఘురెడ్డి, టీడీపీ సభ్యు లు దూద్‌వలి, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ హరిప్రసాద్

కత్తెర పురుగు ఉధృతిని తగ్గించుకోవాలి



పొగాకు పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

ఓర్వకల్లు: ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు సాగు చేసిన జొన్న, మొక్కజొన్న పంటలలో కత్తెర పురుగు ఉధృతి ఎక్కువగా ఉందని నంద్యాల ప్రాంతీయ పరిశోధనా సంస్థ శాస్త్రవేత్తలు అన్నారు. శుక్రవారం మండల వ్యవసాయాధికారి సుధాకర్ ఆధ్వర్యంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు ప్రసన్నలక్ష్మీ, శివరామకృష్ణ, మోహన్, విష్ణువర్ధన్ రబీ సీజన్‌కు సంబంధించి సాగు చేసిన జొన్న, మొక్కజొన్న, పొగాకు పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వారు మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల కారణంగా మొక్కజొన్న, జొన్న పంటలను కత్తెర పురుగు అధికంగా ఆశిస్తుందన్నారు. ఇమామ్ ఎక్కిన్ బెంజోయేట్ 90 గ్రాములను ఎకరాకు/ స్పినోనెట్ 60 గ్రాములను 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారులు సుధాకర్, సుదీప్తి, ఏఈఓ భాస్కర్, రైతు భరోసా కేంద్రాల సిబ్బంది, ఉద్యానవన అధికారిణి అనూష తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్‌లో డీఎడ్ రెండవ సెమిష్టర్ పరీక్షలు

కర్నూలు (న్యూటౌన్): జిల్లాలో 2022-2024 రెగ్యూలర్ బ్యాచ్ డీఎడ్-2 సెమిష్టర్ పరీక్షలు (2020-2022, 2021-2023 బ్యాచ్ మాత్రమే) డిసెంబర్ నెలలో నిర్వహించడతాయని జిల్లా విద్యాశాఖాధికారి వి రంగారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు సంబంధించి పరీక్ష ఫీజు ఈ నెల 24, 25వ తేదీల్లోపు చెల్లించాలని, లేట్ ఫీజు రూ.50తో ఈ నెల 29, 30వ తేదీల్లోపు చెల్లించాలని సూచించారు. మరిన్ని వివరాలకు www.bse.ap.gov.in వెబ్‌సైట్‌లో పూర్తి వివరాలను ఉంచామన్నారు. సాధారణ అభ్యర్థులకు పరీక్ష రుసుం రూ.150 కళాశాల ప్రిన్సిపల్ వెబ్ అప్లికేషన్ ఫారంను నింపి ప్రక్రియలో కనిపించే పేమెంట్ గేట్‌వే ద్వారా రెగ్యూలర్, ప్రైవేట్ అభ్యర్థులకు వేర్వేరుగా ఫీజు చెల్లించాలని పేర్కొన్నారు.

సమయపాలన పాటించకుంటే చర్యలు

● డీఈఓ సుధాకర్ రెడ్డి

గడివేముల: ఉపాధ్యాయులు సమయపాలన పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని జిల్లా విద్యాశాఖ అధికారి సుధాకర్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రం గడివేముల జెడ్పీ హైస్కూల్‌ను డీఈఓ తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణలో జరుగుతున్న స్టడీ అవర్స్‌ను పరిశీలించి విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. ఉపాధ్యాయుల అటెండెన్స్ రిజిస్టర్లను పరిశీలించి సరిగా లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. డీఈఓ మాట్లాడుతూ పాఠశాల ఆవరణాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పదో తరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ 2 విమల వసుంధర దేవి, హెచ్ఎం విక్టర్ ఇమ్మానియేల్ తదితరులు పాల్గొన్నారు.



తరగతి గదిని పరిశీలిస్తున్న డీఈఓ సుధాకర్ రెడ్డి

రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు

● ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

ఓర్వకల్లు: రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందజేసిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదే అని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని బ్రాహ్మణపల్లె గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈఓఆర్‌డీ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యేతోపాటు, కర్నూలు మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ తిప్పన్న, జెడ్పీటీసీ సభ్యుడు రంగనాథ్‌గౌడు, సర్పంచ్ జయభారతమ్మ హాజరయ్యారు. ముందుగా కురువ గేరి, కమ్మగేరి, బీసీ, ఎస్సీ కాలనీలలో ఎమ్మెల్యే పర్యటించారు. ప్రజల యోగక్షేమాలను గురించి తెలుసుకున్నారు. వృద్ధులను ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పొలాలకు విద్యుత్, ఆన్‌లైన్, జగనన్న కాలనీలలో నిర్మించుకున్న ఇళ్లకు సంబంధించిన బిల్లులు తదితర సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగున్నరేళ్లలో పార్టీలకు అతీతంగా ప్రజలకు అవసరమైన అన్ని సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందజేసిన ఘనత తమ ప్రభుత్వానిదన్నారు. గ్రామంలో రెండో విడత కింద 85 పట్టాలను మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వాదించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని కోరారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు నాగేశ్వర్‌రెడ్డి, బీసీ రవికుమార్, బలరాముడు, దేవరాజు, కానుగల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

ప్రజల దగ్గరకే ప్రజాప్రతినిధులు

● ఎమ్మెల్యే డా.జరదొడ్డి సుధాకర్

కర్నూలు సిటీ: ప్రజల దగ్గరకే ప్రజాప్రతినిధులను పంపించాలనే ఆలోచన ఏ ఒక్క రాష్ట్రంలో ఏ సీఎం కూడా చేయలేదని, ఆ ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కిందని కోడుమూరు ఎమ్మెల్యే డా.జరదొడ్డి సుధాకర్ అన్నారు. శుక్రవారం కర్నూలు రూరల్ మండల పరిధిలోని బి.తాండ్రపాడు గ్రామ పంచాయతీ సచివాలయం-2లో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ జగనే ఎందుకు కావాలి? అనే కార్యక్రమానికి ఎమ్మెల్యేతో పాటు, ఎంపీపీ డి.వెంకటేశ్వరమ్మ హాజరయ్యారు. ముందుగా ప్రజానగర్‌లో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కాదంబరి కాలనీలోని సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. గతంలో ఎంతో మంది ముఖ్యమంత్రులను చూశామని, అయితే ఏ సీఎం కూడా ప్రజల దగ్గరకే ప్రజాప్రతినిధుల వెళ్లి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, వారి జీవన విధానాలను నేరుగా ప్రజలను కలుసుకోని తెలుసుకుని పరిష్కరించేందుకు చర్యలు చేపట్టలేదన్నారు. బి.తాండ్రపాడు సచివాలయం-2 పరిధిలోని ప్రజానగర్, కాదంబరి కాలనీ వాసులకు సంక్షేమ పథకాల ద్వారా రూ.7,43,99,904 ప్రత్యక్షంగా, రూ.2,31,26,332 పరోక్షంగా లబ్ధి చేకూరిందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మహబూబ్ బాషా, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు డి.వాసు, బి.తాండ్రపాడు మాజీ ఎంపీటీసీ చిన్న లక్ష్మన్న, స్థానిక నాయకులు మోహన్‌బాబు, ఈఓఆర్‌డీ అనురాధ తదితరులు పాల్గొన్నారు.



సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించిన ఎమ్మెల్యే, ఎంపీపీ వెంకటేశ్వరమ్మ

అక్షిత చారిటబుల్ ట్రస్ట్‌ను సందర్శించిన కోడుమూరు ఎమ్మెల్యే

కర్నూలు (న్యూటౌన్): కర్నూలు మండలం పసుపల గ్రామంలోని అక్షిత చారిటబుల్ ట్రస్ట్‌ను శుక్రవారం కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ సందర్శించారు. తిరుపతి డీఎస్పీ మురళీధర్ కుమార్తె అక్షిత 13 ఏళ్ల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. ఆమె జ్ఞాపకార్థం అంధుల పాఠశాల, వసతి గృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. అక్షిత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి దివ్యాంగులకు ఎమ్మెల్యే తినిపించారు. కార్యక్రమంలో తిరుపతి డీఎస్పీ మురళీధర్, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ సభ్యులు రవిశాస్త్రి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు మహబూబ్‌బాషా, సి బెళగల్ జడ్పీటీసీ గిరిజోన్, దివ్యాంగులు పాల్గొన్నారు.



దివ్యాంగులతో కలిసి కేక్ కట్ చేస్తున్న కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్

రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణంపై గ్రామ సభ



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ రమేష్ బాబు

కల్లూరుఃమండల పరిధిలోని లక్ష్మీపురం, చిన్నటేకూరు గ్రామల్లో పొలాల రస్తాకు వెళ్లే దారిలో ఉన్న రైల్వే గేట్ల స్థానంలో అండర్ పాస్ బ్రిడ్జి ఏర్పాటుకు రైల్వే అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ మేరకు శుక్రవారం తహసీల్దార్ రమేష్ బాబు, రైల్వే ఏఈ రాజు బ్రిడ్జి నిర్మాణంపై లక్ష్మీపురం, దూపాడు, చిన్నటేకూరు గ్రామాల ప్రజలతో గ్రామసభ నిర్వహించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా బ్రిడ్జిలు నిర్మించాలని ప్రజలు, రైతులు కోరారు. ఆయా కార్యక్రమాలలో కార్పొరేటర్ నారాయణ రెడ్డి, చిన్నటేకూరు సర్పంచ్ లక్ష్మన్న, నాయకులు సత్యంరెడ్డి, ఈశ్వరయ్య, ఆయా గ్రామాల ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

జేఎన్టీయూ సౌత్ జోన్ జట్టుకు ఆర్జీఎం విద్యార్థులు

పాణ్యం: వాలీబాల్, బాల్ బ్యాడ్మింటన్ జేఎన్టీయూ సౌత్ జోన్ పోటీలకు ఆర్జీఎం విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ డాక్టర్ జయచంద్ర ప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఆయన కళాశాలలో మాట్లాడుతూ ఈనెల తొమ్మిదవ తేదీన కడప కేఎస్ఆర్ కళాశాలలో నిర్వహించి న వాలీబాల్ బాల్ బ్యాడ్మింటన్ సౌత్ జోన్ జ ట్టు ఎంపిక పోటీలలో వాలీబాల్ మహిళా జట్టు కు కళాశాలకు చెందిన డి మానస, పురుషుల విభాగంలో పవన్ కుమార్ ఎంపికైనట్లు తెలిపారు.బాల్ బ్యాడ్మింటన్ జట్టుకు అశోక్ కుమా ర్ ఎంపికయ్యాడని చెప్పారు. కేరళలో జరిగే వా లీబాల్ పోటీలలో, బెంగళూరు యూనివర్సిటీ లో జరిగే బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో వీరు పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా ఎంపికై న విద్యార్థులను కళాశాల ఎండీ శివరాం, డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ అభినందించారు. కార్యక్రమంలో కళాశాల స్పోర్ట్స్ డైరెక్టర్ వెంకటేష్, పీడీ వెంకటేశ్వర నాయక్ పాల్గొన్నారు